

19 వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

ఆదివారం,1 ఫిబ్రవరి 2026

8 పేజీలు


# ఏలూరులో జన జాతర

## కిటకిటలాడిన నగరం







- నేడు గంగానమ్మకు మహా కుంభం
- బంధువులతో నిండిన నివాసాలు
- పోటెత్తనున్న భక్తజనం.. భారీ భద్రత
- నాటు కోడి,మేకపోతు లకు భారీ డిమాండ్

**ఏలూరు,సూర్యప్రతినిధి :** ఏలూరులో గంగానమ్మ జాతర అంగరంగ వైభవంగా జరగనుంది. ఆదివారం మహా కుంభ సమర్పణ కార్యక్రమం తెల్లవారుజాము నుంచి ప్రారంభం కానుంది.ఏలూరు నగరవాసులే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి వేలాది మంది గంగానమ్మకు సద్దులు సమర్పిస్తారు.ఇప్పటికే బంధువుల నివాసాలకు చేరుకున్న వేలాదిమంది శనివారం సాయంత్రం నాటికే పెద్దఎత్తునఅమ్మవారి దర్శనానికి తరలివచ్చారు.ఆదివారం నాడు వేలమంది భక్తులు పడమర వీధిలో గంగానమ్మ అమ్మవార్లు వేంచేసి ఉన్న మేడల వద్దకు దర్శనం నిమిత్తం రాబోతున్నారు.వీరి కోసం ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేశారు.

**మార్కెట్లు కిటకిట**–ఈ నేపథ్యంలో మార్కెట్కూడాభారీగా కిక్కిరిసింది. ప్రత్యేకించి అమ్మకాలు రెట్టింపు అయ్యాయి. అమ్మవారికి సమర్పించేందుకు అధిక ధర అయినా సరే లెక్కచేయకుండా నాటు కోళ్లు కొనుగోలు చేశారు.ఒక్కోకోడి 1200నుంచి 2వేల వరకు ధర పలికింది. అదేగొర్రె,మేకలకు భారీ డిమాండ్ నెలకొనడంతో తాడేపల్లిగూడెం, చింతలపూడి, నూజివీడు మార్కెట్ నుంచి కూడా అనేకమంది శుక్రవారం నాడే కొనుగోలు చేసి సిద్ధం చేశారు.దీనికి తోడు పాలు పెరుగు కు భారీ డిమాండ్ నేపథ్యంలో పేరొందిన కంపెనీలకు ప్రత్యేకంగా ఆర్డర్ ఇచ్చి మరి పాలు పెరుగు రప్పించుకున్నారు.

- తరువాయి 2లో..

### నేడు ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడిగా

# డా.'కోన' ప్రమాణ స్వీకారం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** స్థానిక కమ్మ కళ్యాణమండపం నందు ఆదివారం ఉదయం 9గంటలనుండి ప్రమాణ స్వీకారం జరుగుతుంది. ఈ మహోత్సవానికి భారీఏర్పాట్లు జరుగుతున్నాయి. సుమారు 5వేల మందికి కావలసిన ఆహారపానియాలు ఏర్పాటు చేస్తున్నారు. ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంటు సభ్యులు టీజీ వెంకటేష్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, పలువురుశాసనసభ్యులు ప్రముఖులు హాజరుకానున్నారు. ఉదయం భారీ ర్యాలీ నడుమ టీజీ వెంకటేష్ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంనుండి కమ్మ కళ్యాణ మండపం వద్దకు బైక్ ర్యాలీతో ఆర్యవైశ్యప్రముఖులు స్వాగతం పలకనున్నారు. ప్రమాణస్వీకార తదనంతరం సుమారు 15లక్షల రూపాయల విలువైన సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

పలువురు నిరుపేద ఆర్యవైశ్యులకు వంద గ్రైండర్లు, 30 కుట్టు మిషన్లు, ప్రతిభ కలిగిన ఆర్యవైశ్య విద్యార్థులకు 20 లాప్టాప్‌లు,పలుసేవా కార్యక్రమాలను ముఖ్యఅతిథి వెంకటేష్ చేఅర్హులకు అందించనున్నారని నిర్వాహకులు తెలిపారు.




# ఏలూరులో జన జాతర

**మొదటిపేజి తరువాయి**

వాస్తవానికి ప్రతిరోజు కొన్ని లీటర్ల పాలు పెరుగు మిరియం వల్ల ఉంటుండగా జాతర దృష్టిలో పెట్టుకొని ఆది, సోమవారాలు గాను నిత్యం డిమాండ్ కంటే ఆ నాలుగు రెట్లు అధికంగా నిల్వ చేయాల్సి వచ్చింది. అలాగే ప్రతి ఇంటి ముందు టెంట్లు వేయాల్సిన రావడం తో సమీపంలో ఉన్న మండల కేంద్రాల నుంచి కూడా టెంట్లను వంట పాత్రలను కుర్చీలను పెద్ద ఎత్తున రప్పించారు. జాతర నేపథ్యంలో తమ వారందరికీ వస్త్రాలు సమర్పించాల్సి ఉన్నందున మార్కెట్లో చీరలు అమ్మకాలు గడిచిన 10 రోజులుగా మూడింతలు పెరిగాయి.ఏలూరు నగరంతో పాటు తణుకు,రాజమండ్రి, విజయవాడ హోల్ సేల్ మార్కెట్ల నుంచి కూడా చీరలు కొనుగోలు చేసి ఏలూరు వాసులు సరికొత్త రికార్డును సృష్టించారు.ఇంతకుముందు జరిగిన జాతర్లను దృష్టిలో పెట్టుకొని బంధువులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు పడ్డారు. దశాబ్దల చరిత్ర కలిగిన పడమర వీధి గంగానమ్మ అమ్మవారి కి మహా కుంభ సమర్పణ జరగనుండగా, శనివారం నాడే గంగానమ్మ వేంచేసి ఉన్న మేడల వద్దకు కొర్ల బండిని ఊరేగింపుగా తీసుకువచ్చారు. ప్రత్యేక పూజలు చేసి,సోమవారం జరిగే మహాయాత్రకు సన్నద్ధం చేశారు.

– జాతరకు ప్రత్యేక భద్రత –జాతర దృష్టిలో పెట్టుకొని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి జాతర నిర్వాహకులకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. మొదటి నుంచి పడమర వీధి జాతర నిర్వహణ ఏర్పాట్లు దగ్గరుండి పర్యవేక్షిస్తున్న డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం కూడా ఎప్పటికప్పుడు జాతర సమావే సమాచారాన్ని ఎమ్మెల్యే చంటి కి అందిస్తున్నారు.భద్రత దృష్ట్యా తీసుకోవాల్సిన మరి కొన్ని జాగ్రత్తలు పోలీసులు వివరించడం అలాగే పోలీసు నుంచి జారీ అయ్యే సూచనలు అమలు చేసేలా అప్రమత్తమయ్యారు. మేయర్ నూర్జహాన్ దంపతులు సైతం పడమర వీధి జాతర ఏర్పాట్లను కార్పొరేషన్ వారిగా పర్యవేక్షిస్తున్నారు.

# ఉపాధి చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తాం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం గురించి జంగారెడ్డిగూడెం గ్రంథాలయ కమిటీ చైర్మన్, బిజెపి సీనియర్ నాయకులు కొప్పాక శ్రీనివాసరావు శనివారం మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వ ఉపాధి చట్టం ను కొత్త మార్పులతో ఇప్పటికే ఉన్న ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ ను అమలు చేస్తున్నారని తెలిపారు. చట్టం లక్ష్యం గురించి సవివరంగా తెలిపారు. భారతదేశానికి వికసిత్ భారత్ గ్యారంటీ, రోజ్ గార్ అజీవిక మిషన్ తో గ్రామీణ భారతాన్ని పెను మార్పులతో తీసుకువచ్చే అద్భుతమైన చట్టమని అభివర్ణించారు.

త్వరలోనే తాను గ్రామ గ్రామాన్ని విస్తృతంగా పర్యటించి ప్రజలకు చట్టం గురించి అవగాహన కల్పిస్తానని కొప్పాక శ్రీనివాసరావు తెలిపారు.

## ఒకటి రాకముందే పింఛను పంపిణీ



**కుక్కునూర్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను బిజెపి నాయకులు జిల్లా ధార్మిక సెల్ శాఖ కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణ చార్యులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినెల ఒకటవ తారీఖున పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగానే ఫిబ్రవరి ఒకటో తారీకు ఆదివారం రావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,దేశ ప్రధాని నరేంద్ర మోడీ కృషి మేరకు జనవరి 31 నె ఫిబ్రవరి పెన్షన్ పంపిణీ చేస్తున్నామని అందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ విషయంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని వారు అన్నారు.

## ఆడమిల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు



**కామవరపుకోట, మేజర్ న్యూస్:** ఆడమిల్లిలో శనివారం శాసనసభ్యులు సోంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళ , పెన్షన్ల పంపిణీ ,సిసి రోడ్ శంకుస్థాపన కల్వర్టు శంకుస్థాపన సిసి రోడ్ ప్రారంభ కార్యక్రమాలతో సర్పంచ్ గూడపాటి కేశవరావు ,టిడిపి నాయకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కామవరపు కోట మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ రామకృష్ణ ,సర్పంచులు సొసైటీ అధ్యక్షులు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వికసిత్ భారత్ సంకల్పంలో ప్రతి శ్రామికుడు భాగస్వామి కావాలి

**– కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ**



**భీమవరం,మేజర్ న్యూస్:** వీరవాసరం మండలం వడ్డిగూడెం, పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామాలలో ఉపాధిహామీ కూలీలతో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ భేటీ అయ్యారు. విబిజి రామ్ జీ పథకంపై ప్రతిపక్షాలు దుష్ప్రచారాన్ని నమ్మవద్దు – పథకం అమలులో పారదర్శకతే మోదీ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దేశాభివృద్ధిలో శ్రామికుల పాత్ర అత్యంత కీలకమని, 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రతి కూలీని భాగస్వామిని చేయడమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పేర్కొన్నారు. శనివారం వీరవాసరం మండలం వడ్డిగూడెం, పాలకోడేరు మండలం విస్సాకోడేరు గ్రామలలో ఆయన పర్యటించారు. మొదట వడ్డీగూడెం గ్రామంలో పంటకాలువ పూడికతీత పనుల్లో నిమగ్నమైన ఉపాధి హామీ కూలీలను కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కలిసి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూలీలతో కలిసి కూర్చుని వారితో నేరుగా ముచ్చటించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాత ఉపాధి హామీ పథకం స్థానంలో విప్లవాత్మక మార్పులతో తీసుకువచ్చిన (వికసిత్ భారత్ – గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధి హామీ మిషన్ ) పథకం గురించి కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ కూలీలకు వివరించారు. గతంలో కేవలం 100 రోజులుగా ఉన్న పని దినాలను ఇప్పుడు 125 రోజులకు పెంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సైదు శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షులు వెంద్ర దివాకర్,నీటి సంఘం డి.సి. చైర్మన్ ఆకుల లీలా కృష్ణమూర్తి,ఎం.పి.టి.సి విజయలక్ష్మి, కూరెళ్ల నరసింహా రావు,కొల్లి వెంకట్రావు, జనసేన అధ్యక్షులు జవ్వాది బాలాజీ, బీజేపీ, జనసేన, తెలుగుదేశం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## కొణిజర్లలో పెన్షన్లు పంపిణీ



లింగపాలెం మేజర్ న్యూస్: లింగపాలెం మండలం కొణిజర్ల గ్రామపంచాయతీ పరిధిలో శనివారం సామాజిక పింఛన్ల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రీనింగ్ బ్యూటిఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతినెలా సామాజిక పెన్షన్ల పంపిణీని చేస్తూ పేదల పెద్ద కొడుకుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిలుస్తున్నారని,1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే జనవరి 31వ తేదీన పెన్షన్ల పంపిణీని,రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టి నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దనే ఈ సామాజిక పెన్షన్ల పంపిణీ చేపట్టడం దానికి ముఖ్యమంత్రి ప్రతినెలా స్వయంగా వెళ్లి ఇవ్వడం ముఖ్యమంత్రికి పేదల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గాలంకి కుటుంబరావు,మాజీ సర్పంచ్ చిలుకుబత్తుల ప్రభాకరరావు,బూత్ ఇంచార్జి పొదిల రాజు,కో బూత్ ఇంచార్జి యాదాల అశోక్,పంచాయతీ కార్యదర్శి జస్విత,సచివాలయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒకే రోజు పదోన్నతి - పదవీ విరమణ



ఏలూరు,మేజర్ న్యూస్ : కొంతమంది అధికారులకు అదృష్టం వెంటే దురదృష్టం కూడా వెనుకే ఉంటుంది,ఒక అధికారికి అదే రోజుపదోన్నతి మరుక్షణమే పదవీ విరమణ జరగడం విశేషం.ఇది కొంతమంది దురదృష్ట జాతకం, సత్యసాయి జిల్లా పెనుగొండలో సెరికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న ఎ.రత్నం పదోన్నతిపై ఏలూరు జిల్లా సెరికల్చర్ డిడిగా శనివారం విధులు చేపట్టారు,కొద్దిసేపు మాత్రమే డిడి హోదాలో కూర్చున్న రత్నం ఆ వెంటనే పదవి విరమణ చేశారు,

## శృంగవృక్షంలో ఎక్స్ ప్రెస్ రైళ్లుకు హాల్ట్ ఇవ్వాలి

**పాలకోడేరు, మేజర్ న్యూస్ :** శృంగవృక్షం రైల్వే స్టేషన్ 15 గ్రామాల ప్రయాణీకులకు అందుబాటులో ఉన్నందున నరసాపురం నుంచి వచ్చే ప్రతి ఎక్స్ ప్రెస్ రైళ్లుకు హాల్ట్ ఇవ్వాలని శృంగవృక్షం ఆర్య వైశ్యసంఘం కోరింది.ఈ మేరకు శనివారం భీమవరం వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీ వాస్తవ్ కు సంఘం ప్రధానకార్యదర్శి సోము రామకృష్ణ వినతిపత్రం సమర్పించారు. శృంగవృక్షం 1 వ ప్లాట్ ఫామ్ నుంచి దూసనపూడి వెళ్ళే సుమారు 100 మీటర్ల రహదారి పెద్ద పెద్ద గుంతలు పడి ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని దాన్ని పునర్నిర్మించాలని జి ఎం.ను కోరారు. అలాగే వీరవాసరం 2 వ ప్లాట్ ఫాం నుంచి మెయిన్ రోడ్ కు వచ్చే దారి కూడా నిర్మించాలని రామకృష్ణ కోరారు.

## దివిలి కిట్స్‌లో ప్రాంగణ ఎంపికలు

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, దివిలి కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఫైనల్ ఇయర్ విద్యార్ధులకు స్పైడర్ ఎలక్ట్రిక్ ఇండియా ప్రై.లిమిటెడ్ కంపెనీ బృందం వర్చువల్‌గా విద్యార్ధులకు పరీక్షలు మరియు వర్చువల్‌గా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ ఇంటర్వ్యూలలో సుమారు 189 మంది విద్యార్ధులు పాల్గొనగా, 38 మంది ఎంపికైనట్లు కళాశాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్ధులను ఛైర్మన్ బేతినీడి శ్రీనివాసరావు అభినందిస్తూ రాబోయే రోజులలో మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు.

అనంతరం ఇకముందు వచ్చే ప్రాంగణ ఎంపికలలో మిగిలిన విద్యార్ధులు ప్రతిభ చూపి, అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ప్లేస్‌మెంట్ అధికారిణి మధులత, హెచ్ఓడిలు, పాల్గొన్నారు.

# రహదారి భద్రత - జీవన భద్రత





## - ముగిసిన రహదారి భద్రత మాసోత్సవాలు

ఏలూరు,మేజర్ న్యూస్ : రహదారి భద్రత -జీవన భద్రత అనే నినాదంతో, జిల్లా పోలీస్ యంత్రాంగం నిర్వహించిన 37వ రహదారి భద్రత మాసోత్సవాలు శనివారంతో విజయవంతంగా ముగిశాయి. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు,గత నెల రోజులుగా జనవరి 1 నుండి 31వ తేదీ వరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సి ఆర్ రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీలో ఆటో, బస్సు,డ్రైవర్లకు సమావేశం ను పోలీస్ ఆర్.టి.సి,రోడ్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ అధికారులు పాల్గొన్నారు. హెల్మెట్ ,సీట్ బెల్ట్ ఆవశ్యకత ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,కార్లు ,ఇతర వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ ధరించడం ద్వారా ప్రాణాపాయం నుండి ఎలా తప్పించుకోవచ్చో డెమోల ద్వారా వివరించారు. ఆటో, బస్సు,డ్రైవర్లకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, అతి వేగం, మద్యం సేవించి వాహనం నడపడం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.కాలేజీ విద్యార్థులకు రోడ్డు భద్రతా ని గురించి బాధ్యతాయు తమైన పౌరులుగా ఎదిగేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమములో ఆర్ టి సి ఆర్.ఎం ఎస్ కె శబ్బం,డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ శేఖర్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జగదీష్ సురేష్,ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు సిఆర్రెడ్డి ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని విద్యార్థులకు డ్రైవర్లు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ ముగింపు కార్యక్రమం

### శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల, భీమవరం



భీమవరంమేజర్న్యూస్: శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల, భీమవరంలో 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె.ఎస్.ఎన్. ప్రసాద్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు పి. నరేంద్ర, ఏ.స్.పి. తేజ హాజరై విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. హెల్మెట్, సీట్బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదనే అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.కళాశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతపై యువతలో చైతన్యం తీసుకురావడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రిన్సిపాల్ ఎ అనురాధ మాట్లాడుతూ ఇటువంటి అవగాహనా కార్యక్రమాలు విద్యార్థుల జీవితాల్లో సురక్షితమైన భవిష్యత్తుకు దోహదపడతాయని పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బి.మావుల్లు మాట్లాడుతూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు అనంతరం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, బోధనేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పెన్షన్ డబ్బులను సద్వినియోగం చేసుకోవాలి : తాహాసిల్దార్



ఉండి,మేజర్న్యూస్:రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న సామాజిక పెన్షన్ డబ్బులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఉండి తాహాసిల్దార్ కావడి నాగార్జున అన్నారు. శనివారం ఉండి గోరింతోట కాలనీలో ఒకరోజు ముందుగానే ఇంటింటికి తిరుగుతూ లబ్దిదారులకు సామాజిక పెన్షన్లు ఆయన పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్ డబ్బులను లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని కొంత మొత్తాన్ని పొదుపు చేసుకోవాలని ఆయన లబ్దిదారులను సూచించారు.

ఒకటవ తేదీ ఆదివారం రావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందుగానే సామాజిక పెన్షన్లను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో అద్దంకి బాబి, లబ్దిదారులు పాల్గొన్నారు.

# బాలలు ఉన్నత విద్య అభ్యసించాలి






## - జిల్లా న్యాయ సేవాధికారి రత్న ప్రసాద్

ఏలూరు,మేజర్ న్యూస్ : అంతర్జాతీయ వీధి బాలల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్న ప్రసాద్ ప్రభుత్వ బాలుర వసతి గృహము నందు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాలలతో మాట్లాడుతూ బాలల విద్య కోసం ప్రభుత్వాలు అనేక సౌకర్యాలు, వసతులు ఏర్పాటు చేశాయని వాటిని వినియోగించుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని సూచించారు. అలాగే విద్యా సంవత్సరం మధ్యలో చదువు మానేసి ఉన్న వాళ్లను గుర్తించి వారిని తిరిగి పాఠశాలకు పంపించడం చేయాలని,విధిగా పాఠశాలకు హాజరు కానీ విద్యార్థులను గుర్తించి వారికి,వారి తండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించి తిరిగి పాఠశాల నందు చేర్పించాలని సూచించారు. బాలలను పనికి పంపించరాదని బాల కార్మిక వ్యవస్థను ప్రోత్సహించే వారిని చట్టాలు తీవ్రంగా శిక్షిస్తాయని సూచించారు. తదనంతరం రెండవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ యం.రాజా ,జిల్లా శిశు సంరక్షణ అధికారిని సూర్య చక్ర వేణి,సిడబ్ల్యూసి ఇన్చార్జ్ చైర్పర్సన్ పి వెంకటేశ్వరరావు ఎల్ఎస్ కోఆర్డినేటర్ యస్.నాగేశ్వరరావు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి.నాగేశ్వరరావు,ప్యానల్ లాయర్ బి.సంగీతరావు పారా లీగల్ వాలంటీర్లు స్థానిక యానాదుల కాలనీలోని ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు పిల్లలను తప్పనిసరిగా పాఠశాలకు పంపించాలని, బాలలను పంపేచే తల్లిదండ్రులపై తగులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సూచించారు.

## 5వ తేదీ వరకు ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : స్థానిక ఎస్.డి.ఎస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈ నెల 5వ తేదీ వరకు ఐపిఈ 2026 ప్రాక్టికల్ పరీక్షలు రెండవ సంవత్సరం సైన్స్ విద్యార్థులకు జరుగుతున్నాయని ప్రిన్సిపల్ బి వెంకటేశ్వరరావు శనివారం మీడియాకు తెలిపారు. ఈ పరీక్షలు రోజుకు 2 సెషన్స్ గా జరుగుతాయన్నారు.మొదటి సెషన్ ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు,రెండవ సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరుగుతాయని, ఈ పరీక్షలన్నీ సీసీ కామన్ పర్యవేక్షణలో నాన్ జంబ్లింగ్ విధానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థులందరూ ఈ పరీక్షలకు హాజరై మంచి మార్కులు సాధించాలని ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు తెలిపారు.

## అధికార పక్షం వారికి మంచి బుద్ధిని ప్రసాదించాలి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : గోకుల తిరుమల పారిజాత గిరి దేవస్థానం వద్ద శనివారం మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి గిరి ప్రదక్షణ చేసి స్వామివారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పక్షం వారు రాజకీయ విమర్శలు హుందాగా ఉండాలి తప్ప ఇలగ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని అడ్డుపెట్టుకొని అడ్డగోలు రాజకీయాలు చేయకూడదని, కల్తీ కలవలేదని సిబిఐ వారు నిర్ధారించిన తర్వాత కూడా కెమికల్స్ కలిసిందని మళ్లీ రాద్ధాంతం చేయడం సబాబు కాదన్నారు ఈ సందర్భంగా వారికి మంచి బుద్ధిని ప్రసాదించాలని కాలినడకతో కొండ చుట్టూ గిరి ప్రదక్షణ చేసి స్వామి వారిని దర్శించుకున్నామని తెలిపారు.

## కారును ఢీ కొట్టిన మోటార్ సైకిలిస్టు : తీవ్రగాయాలు



చింతలపూడి,మేజర్ న్యూస్ : ఏలూరు నుండి చింతలపూడి వెళ్లే రహదారి మధ్యలోని ఫాతిమాపురం అడ్డ రోడ్ సమీపంలో ఆగి ఉన్న టాటా నెక్సన్ టిజి 08 ఎఫ్ 7265 నెంబర్ గల కార్ని అంథోనినగర్ కి చెందిన మానుకొండ మహేష్ అనే వ్యక్తి వెనుక నుండి మోటార్ సైకిల్తో ఢీ కొట్టాడు. దీనితో అతడి తలకు బలమైన గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని చింతలపూడి ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు దార్యప్తు ప్రారంబించారు.

## 3న 1 నుండి నుండి 7 వరకు జెడ్పి స్థాయీ సంఘ సమావేశాలు

ఏలూరు,మేజర్ న్యూస్ : ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ 1 నుండి నుండి 7 వరకు గల స్థాయీ సంఘ సమావేశాలు. ఈ నెల 3వ తేదీన మంగళవారం ఉదయం 10గం.ల నుండి జిల్లా ప్రజా పరిషత్,ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ కార్యాలయం నందు నిర్వహించబడునని జెడ్పి సిఇఒ యం.శ్రీహరి శనివారం తెలిపారు.

సమావేశంకు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని అందరు జిల్లా ప్రజా పరిషత్ సభ్యులు మంత్రి,పార్లమెంటు సభ్యులు,శాసన మండలి సభ్యులు,శాసన సభ సభ్యులు,జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు,జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు)ఏలూరు, పశ్చిమ గోదావరి ,తూర్పుగోదావరి జిల్లాలోని అధికారులు అందరు హాజరౌతారని ఆయన తెలిపారు.

# రాజకీయ లబ్ధి కోసం దేవుడిని వాడుకుంటున్న కూటమి నేతలు



– వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ధ్వజం

**నరసాపురం, మేజర్ న్యూస్:** కూటమి నేతలు రాజకీయ లబ్ధి పొందడం కోసం కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని కూడా వాడుకునే ప్రయత్నం చేస్తున్నారని, రాష్ట్ర ప్రజలంతా ఈ విషయాన్ని గమనిస్తున్నారని వైసీపీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. శనివారం పట్టణంలోని రాజగోపాల్ స్వామి ఆలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లకు మంచి బుద్ధి ప్రసాదించాలని వైసీపీ నేతలు పూజలు చేశారు.గత వైసిపి ప్రభుత్వ హయాంలో తిరుపతి లడ్డులో జంతు కొవ్వు కలిసిందని కూటమి నేతలు ఆరోపించారన్నారు. ఇదే విషయమై సుప్రీంకోర్టు విచారణ జరిపిన అనంతరం తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డులో జంతువులకు సంబంధించిన కొవ్వులు కలవలేదని స్పష్టం చేశారన్నారు. అయినప్పటికీ రాజకీయంగా లబ్ధి పొందాలని ఉద్దేశంతో రాష్ట్రంలో అనేక సమస్యలు ఉండగా లేని దానిని సృష్టించి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.రాజకీయాల కోసం కులాలను,మతాలను,దేవుడిని కూడా వాడుకుని జంతువుల కొవ్వు కలిసిందని దిగజారుడు మాటలు చెప్పటం ఆ స్థాయి నాయకులకు సిగ్గుగా అనిపించడం లేదని ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు.సిబిఐ రిపోర్టుతో వాస్తవాలు ప్రజలకు తెలిసినప్పటికీ ఏదో విధంగా ఎదురు దాడి చేస్తున్నారని విమర్శించారు. జంతువుల కొవ్వు కలిసింది అని సంవత్సరం పాటు అబద్ధపు ఆరోపణలు చేశారు. సిబిఐ రిపోర్ట్‌తో వాస్తవాలు ప్రజలందరికీ తెలుశాయని ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, జడ్పిటిసి బొక్క రాధాకృష్ణ, వైసీపీ మండల అధ్యక్షులు ఉంగరాల రమేష్ నాయుడు, దొంగ మురళీకృష్ణ, పప్పుల రామారావు, మాజీ జెడ్పిటిసి చాగంటి సత్యనారాయణ, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు చినమిల్లి చంద్రశేఖర్ పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తిరుమలలో చేసింది మహా పాపం - అదే వైసీపీకి అయింది పెద్ద శాపం



– ఏఎంసీ చైర్మన్ దుర్గ పార్వతి,జనసేన పార్టీ మండల అధ్యక్షులు మధుబాబు

**చింతలపూడి,మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానంలో అత్యంత పవిత్రంగా భావించే స్వామివారి లడ్డు ప్రసాదంలో గత వైసీపీ ప్రభుత్వంలో కల్తీ నెయ్యి ఉపయోగించారనే అంశంపై ఏర్పాటుచేసిన షిట్ తమ చార్జి షీట్ నివేదికలో కల్తీ వాస్తవమే అంటూ ధృవీకరించిన నేపథ్యంలో ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులతో కలిసి "మహా పాపం - కల్తీ నిజం" అనే కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎంతో పవిత్రమైనటువంటి తిరుమల పుణ్యక్షేత్రంలో కల్తీ నెయ్యి ద్వారా లడ్డూలు తయారు చేసి ఘోర అపచారానికి పాల్పడ్డారు కాబట్టే ఆ శాపం తగిలి వాళ్లు ఈనాడు అధికారానికి దూరం అయ్యారని అన్నారు.ఈనాటికి వైసిపి దిగజారుడు రాజకీయాలు మానుకోకుండా, బకాయిపులతో వాస్తవాన్ని మరుగున పెట్టి తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, గోడల మీద బొమ్మలు వేయించుకొని నా సర్వేయర్లతో పని చేస్తున్నారని చెప్పే జగన్, ప్రభుత్వంలో అధికారులు సిబ్బంది ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న వాళ్ళకి పనిచేస్తారనే కనీస ఇంగిత జ్ఞానం లేకుండా మాట్లాడటం అతని అవగాహనా రాహిత్యం అని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం , నిజాయితీగా నీతివంతమైన పాలనను ప్రజలకు అందిస్తుందని అన్నారు.



# కుష్టి వ్యాధి పట్ల సమాజంలో అవగాహన

**కలిదిండి /క్రైకలూరు,మేజర్‌న్యూస్,** భారతదేశాన్ని పోలియో, కుష్టి వ్యాధి రహితంగా చేయడానికి అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. కలిదిండి మండలం చిన్న తాడినాడ గ్రామ పంచాయితీ సభ్యుల మరియు మండల పరిషత్ జిల్లా పరిషత్ సభ్యుల సమన్వయంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గండికోట ఏసుబాబు మాట్లాడుతూ గ్రామంలో కుష్టి వ్యాధి కేసులను కనుగొని వ్యాధి ఉన్న వారిని సాధ్యమైనంత త్వరగా నిర్ధారించి వారికి తొలి దశలోనే చికిత్స అందించాలన్నారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే చేసి కుష్టి వ్యాధికి సంబంధించిన ప్రాథమిక లక్షణాలు ఉన్నవారు ఆరోగ్య శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు. సకాలంలో చికిత్స పొందకపోతే అది అంగవైకల్యానికి దారితీస్తుందన్నారు. కుష్టి వ్యాధి పట్ల సమాజంలో అవగాహన పెంచటానికి అపోహలు తొలగించడానికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగరాజుకు మంత్రి గొట్టిపాటి శుభాకాంక్షలు



**ఉండి,మేజర్ న్యూస్:** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఆదివారం ప్రమాణ స్వీకారం చేయనున్న ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజుకు జిల్లా ఇన్చార్జి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉండి మండలం మహదేవపట్నం గ్రామంలోని నాగరాజు గృహానికి వచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం మంత్రి గొట్టిపాటి నాగరాజుకు సాలువా కప్పి పూల బొకే అందించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రపంచ విజ్ఞానానికి భాండాగారాలని అటువంటి మహోత్తరకరమైన బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాగరాజుకు అప్పగించడం శుభసూచకమని ఆయన అన్నారు.విద్యార్థులను మొబైల్ ఫోన్లకి దూరం చేసి పుస్తకాలకు దగ్గర చేయాలన్నదే ప్రభుత్వాలు లక్ష్యం అని అందుకు అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ముందుకు వెళుతున్నారని దానిలో భాగంగా గ్రంథాలయాలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులను గ్రంథాలయాలకు దగ్గర చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఉందని అందుకు అనుగుణంగా సోదరుడు నాగరాజుకు ఆ బాధ్యతను అప్పగించడం జరిగిందని వారు అన్నారు.

నాగరాజు ప్రమాణ స్వీకార మహోత్సవానికి తాను రావాల్సి ఉందని కొన్ని కార్యక్రమాల వల్ల రావడం సాధ్యం కావడం లేదని అందువల్లే ముందుగా నాగరాజును కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని వారు తెలిపారు అనంతరం జుత్తుగ నాగరాజు మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఎమ్మెల్యే రాధాకృష్ణకు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజుకు సీనియర్ నాయకుడు మంతెన నరసింహ రాజుకు సాలువాలు కప్పి భగవద్గీతను వారికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు పాలకోడేరు నానాజీ,ఆకివీడు బాలాజీ ఎంపీపీ చైర్మన్ గవరలక్ష్మి అనిల్, టిడిపి సీనియర్ నాయకుడు జుత్తుగ శ్రీనివాస్,టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వనమా శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ వనమా సుబ్బలక్ష్మి, కట్టా రాంబాబు తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# టి.నరసాపురం సొసైటీ తాత్కాలిక సీఈవోగా సత్యనారాయణ



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** సొసైటీలో తాత్కాలిక సీఈఓగా గండిగూడేనికి చెందిన సోలా సత్యనారాయణ శనివారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఇంచార్జి సిఇఓగా పనిచేస్తున్న అగస్టిన్ సెలవు పెట్టడంతో ఆయన స్థానంలో సత్యనారాయణను అధికారులు నియమించారు. దీంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. స్థానిక సొసైటీలో పలు బాధ్యతలు వహించిన ఆయన కష్టపడి పనిచేస్తూ సీఈవో స్థాయికి ఎదిగారని పలువురు అభినందిస్తున్నారు. సంఘ సభ్యులు, పాలకుల సహకారంతో సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

# అంబటిని వెంటనే అరెస్టు చేయాలి

– జిల్లా టిడిపి అధ్యక్షులు బడేటి చంటి డిమాండ్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** వైసిపి పార్టీ అంటేనే బూతుల పార్టీ అని మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి నిరూపించారని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ఎద్దేవా చేశారు. పరిపాలనా దక్షుడు, 40ఏళ్ళ రాజకీయ అనుభవం ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆయన తల్లిని ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసిన వైసిపి నేత అంబటి రాంబాబును తక్షణమే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏలూరులో శనివారం ఆయన ఒక ప్రకటన చేస్తూ అంబటి వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాజకీయాల్లో విమర్శలు ఉండాలి గానీ,అవి శృతిమించితే కఠినమైన శిక్షలు కూడా ఉంటాయని అంబటి వంటి వ్యక్తులకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి బూతులు మాట్లాడే నేతపై చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే మిగతా నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడతారని బడేటి చంటి పేర్కొన్నారు. తన పాలనతో ఎంతో మంది ప్రపంచాధినేతల ప్రశంసలు పొందిన చంద్రబాబును ఉద్దేశించి అంబటి చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బూతులు తిట్టి అదేదో గొప్పగా భావించడం వైసిపి పార్టీ సంస్కృతిగా మారిపోయిందని ఆయన విమర్శించారు. ఇటువంటి వ్యక్తులను, వారి వెనుకఉండి నడిపిస్తున్న మాజీ ముఖ్యమంత్రి జగన్ చేష్టలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే మరో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని బడేటి చంటి హెచ్చరించారు.

# డిఎస్పిగా గురుజు లక్ష్మీ అంజన ఎంపిక



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పాలకొల్లుకు చెందిన గురుజు లక్ష్మీ అంజన గ్రూప్ –1లో విజయం సాధించి డిఎస్‌పిగా ఎంపికయ్యారు. తండ్రి దివాకర్ హెడ్ కానిస్టేబుల్ గా ప్రస్తుతం భీమవరం రూరల్ సర్కిల్ కార్యాలయంలో రైటర్ గా పని చేస్తున్నారు. తల్లి హేమలత ప్రైవేట్ కళాశాలలో పనిచేస్తున్నారు. అంజన భీమవరం ఎస్ఆర్‌కెఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేసి సివిల్స్‌కు శిక్షణ పొందుతున్నారు.గతంలో ఇంటర్వ్యూ వరకు వెళ్ళి 13 మార్కుల తేడాతో అవకాశం కోల్పోయారు. అయినా పట్టుదలతో ఇప్పుడు గ్రూప్–1లో విజయం సాధించారు. ఈమెను పలువురు పోలీసు అధికారులు అభినందిస్తున్నారు.

# పెన్షన్‌దారుల చిరునవ్వులే ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనాలు




### – ఎమ్మెల్యే బడేటి చంటి వెల్లడి

**ఏలూరు,మేజర్ న్యూస్ :** పెన్షన్‌దారుల చిరునవ్వులే కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు కేరాఫ్ అడ్రస్‌లు అని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు,ఎమ్మెల్యే బడేటి చంటి అభివర్ణించారు. అదేలక్ష్యంతో రానున్న రోజుల్లో మరింత మంది అర్హులకు సామాజిక భద్రతా పెన్షన్లు మంజూరు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం శనివారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఫిబ్రవరి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే పెన్షన్‌దారుల ఇళ్ళకు పెన్షన్ సొమ్ములు పంపిణీ చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడంతో ఆ దిశగా శనివారం తెల్లవారుజామునే సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక 22వ డివిజన్‌లో నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత ఆయనకు ఆత్మీయ స్వాగతం లభించింది. అనంతరం డివిజన్‌లోని అర్హుల ఇళ్ళకు స్వయంగా వెళ్ళి పెన్షన్ సొమ్ములను పంపిణీ చేశారు. వారి బాగోగులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఒక వృద్ధురాలు తాను రేషన్ సరుకులు తెచ్చుకోలేకపోతున్నానని తెలుపగా ఇదేవిషయంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించిన ఎమ్మెల్యే బడేటి చంటి,ఇకపై ఆ వృద్ధురాలి ఇంటికే రేషన్ సరుకులు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి సమస్య ఉన్నా తనను నేరుగా సంప్రదించవచ్చునని,ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారమార్గం చూపేందుకు విశేషంగా కృషిచేస్తానని స్పష్టం చేశారు.

గత ఐదేళ్ళలో ఎటువంటి అభివృద్ధినీ చేసిచూపలేని వైసిపి నాయకులు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధిని అంగీకరించలేకే విమర్శలకు పనిచెప్తున్నారంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి విజయవాడ జోన్–2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,కో – ఆప్షన్ సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఎఎంసి చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, డిప్యూటి మేయర్ కర్రి శ్రీనివాస్, క్లస్టర్ ఇంచార్జ్ ఆర్ఎన్ఆర్ నాగేశ్వరరావు,టిడిపి డివిజన్ ఇన్‌ఛార్జ్ అట్లూరి రామ కృష్ణ,కొండే రాణి నిర్మలా కుమారి,డివిజన్ నాయకులు కొసరాజు నాగ సతీష్, కూటమి నాయకులు రెడ్డి నాగరాజు,దాకారపు రాజేశ్వరరావు, నడపన దాన భాస్కర్,కన్నా ప్రసాద్,టీ. శ్రీనివాస్, వేల్పుల అరుణ,వివిధ హోదాలో ఉన్న కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా లబ్ధిదారుల వద్దకే సామాజిక భద్రత పెన్షన్లు



**కలిదిండి /కైకలూరు, మేజర్ న్యూస్,** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ లంక రత్నారావు బూత్ ఇంచార్జ్ పులి వెంకటేశ్వరరావు, చిట్టూరి భాస్కరరావు, పోసిన వెంకటేశ్వరరావు, సచివాలయం సిబ్బందితో కలిసి కలిదిండి గ్రామంలోని ఆదర్శనగర్, ఆర్. సి.ఎం.చర్చి ఎదురుగా ,మిలటరీ పేట,కళ్యాణ మండపం ఏరియా ఇందిరా కాలనీలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రత్నారావు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సామాజిక భద్రత సంక్షేమ పెన్షన్ పేదల జీవితాలకు ఆధారం. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి వద్దకే పెన్షన్ అందించాలని లక్ష్యంతో నిర్వహిస్తున్నారని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు చేరేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఒకటవ తేదీ ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే ఫంక్షన్ పంపిణీ చేపట్టి నేరుగా లబ్ధిదారుల ఇల్లు వద్దనే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టటం దానికి ముఖ్యమంత్రి ప్రతినెల స్వయంగా వెళ్లి ఇవ్వటం పేదల పట్ల ఆయనకి ఉన్న ప్రేమకు నిదర్శనం అన్నారు.

# నేటి నుండి గ్రామీణ ఉపాధి హామీపై వికసిత'దాడికి నిరసన

**ఏలూరు,మేజర్ న్యూస్ :** గ్రామీణ ఉపాధి హామీపై 'వికసిత'దాడిని నిరసిస్తూ ఫిబ్రవరి 1 నుండి 8 వరకు గ్రామాలలో సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య నాయకులు కార్యకర్తలు ప్రసార ఆందోళన చేపట్టాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు,మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నవ యామిని పిలుపునిచ్చారు. వికసిత్ భారత్ జి రాం జీ పథకమును రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని కోరుతూ విస్తృత ప్రచారం గ్రామాల్లో చేయాలని వారు పార్టీ ప్రజాసంఘాల శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రసార కార్యక్రమం తర్వాత ఫిబ్రవరి 9వ తేదీన ఏపీఓ కార్యాలయాలు వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించాలని కృష్ణ చైతన్య, వెంకటేశ్వరరావు, యామిని పిలుపునిచ్చారు.

# పెన్షన్ల పంపిణీపై వైసీపీ నేతలు దుష్ప్రచారం

### – రూ.15.16 కోట్లు పెన్షన్లు అందజేత : ఎమ్మెల్యే ఆరిమిల్లి



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంటింటికి పెన్షన్లు పంపిణీ ప్రక్రియ నిలిచిపోతుందని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారం చేశారని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. ఎన్నికలకు ముందు వాలంటీర్లను దూరంగా పెట్టి వారి ద్వారా పంపిణీ చేయాల్సిన పెన్షన్లు నిలిచిపోతాయని ప్రచారం చేశారని చెప్పారు. శనివారం ఇరగవరం మండలం తూర్పువిప్పర్రు శివారు నారాయణపురం గ్రామంలో పెన్షన్లు పంపిణీ ప్రక్రియను ఆయన ప్రారంభించి మాట్లాడారు. తణుకు నియోజకవర్గంలో ప్రతినెల 36,618 మంది లబ్ధిదారులకు రూ. 15.16 కోట్లు మేర పెన్షన్లు అందజేస్తున్నామని చెప్పారు. ప్రతినెల ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, సచివాలయం కలిసి లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లు సొమ్మును అందజేస్తున్నామని తెలిపారు. ఉదయం నుంచి మొదటి రోజే 99 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. నెలలో మొదటి తేదీ సెలవు దినం వస్తే ముందు రోజే పెన్షన్లు అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇప్పటివరకు ఒక్కరోజు కూడా ఆలస్యం లేకుండా పెన్షన్లు అందజేశామని గుర్తు చేశారు.

వైసీపీ నాయకులు చేసిన దుష్ప్రచారానికి చంపపెట్టుగా ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందజేస్తున్నామని అన్నారు. అనంతరం గ్రామదర్శిని కార్యక్రమంలో స్థానికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమ్మవారికి మొదటి జీతం రూ.18,012 విరాళం



**వాసవి పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం వడలి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మందాలమ్మ అమ్మవారి ఆలయ అభివృద్ధిలో భాగంగా వీరి రాంబాబు, శ్రీలక్ష్మి దంపతుల ప్రధమ కుమారుడు వెంకట సతీష్ బాబు ఏలూరు మున్సిపాలిటీలో శానిటేషన్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ తన మొదటి జీతాన్ని కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులకు రూ 18,012 విరాళం అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సతీష్ బాబును స్ఫూర్తిగా తీసుకుని భక్తులు ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు

## తెల్లవారుజాము నుండే పెన్షన్లు పంపిణీ




**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ఒకటో తారీకు ఆదివారం రావడంతో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే పెన్షన్లు అందజేశారు. శనివారం తెల్లవారుజాము నుండే నిర్దేశించబడిన అధికారులు పట్టణంలోని పలు వార్డులు, గ్రామాలకు వెళ్లి పంపిణీ ప్రారంభించారు. మండల స్థాయి అధికారులు పెన్షన్లు పంపిణీ తీరును పరిశీలించారు. తెల్లవారక ముందే అందరికీ పెన్షన్లు అందజేయలేని లక్ష్యంతో అధికారులు కూడా చురుగ్గా వ్యవహరించారు. వికలాంగులు, వతంతులు, వృద్ధులు, డయాలసిస్ పేషెంట్లు, కళాకారులు తదితరులకు కూటమి పార్టీల నాయకులు, అధికారులు పంపిణీ చేశారు. మండలంలోని కొప్పర్రులో జరిగిన జరిగిన కార్యక్రమంలో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోలిశెట్టి గణేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.వైఎస్ పాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎర్రంశెట్టి బాబులు, తెలగంశెట్టి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి రాజు,రాంబాబు,వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో కూటమి నాయకులతో పాటు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘ పన్నులు చెల్లించండి : కమిషనర్ విజ్ఞప్తి



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పురపాలక సంఘానికి చెల్లించవలసిన ఆస్తిపన్నులు, ఖాళీస్థలం పన్నులు, నీటి కుళాయిలు పన్నులు వసూళ్లు పై వార్డు ఆడ్మిన్ సెక్రెటరీలు, ఎమినిటీ సెక్రెటరీలుతో కమీషనర్ ఆర్ వెంకటరామిరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమీషనర్, డైరెక్టర్, పురపాలన శాఖ ,రీజినల్ డైరెక్టర్, రాజమండ్రి అధికారులు ఇటీవల సమీక్షలు చేసి తక్కువ శాతం వసూళ్ల చేసిన సిబ్బంది పై క్రమశిక్షణా చర్యలు కూడా వుంటాయని తెలియచేశారన్నారు. 1వ తారీఖు నుండి బకాయిదారులను సంప్రదించి వసూళ్ల శాతం పెంచాలని దీనికి విరుద్ధంగా ఉన్న మొండి బకాయిదారులును గుర్తించి చట్టపరంగా జప్తులు చేయడం,కుళాయిలు తొలగించడం లాంటి చర్యలు చేపడుతున్నామని తెలియచేశారు. పట్టణ ప్రజలు తక్షణం సహకరించి నరసాపురం పురపాలక సంఘం అభివృద్ధికి పన్నులు చెల్లించి సహకరించవలసిందిగా కమీషనర్ కోరారు.

# జిల్లా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు



– ఎస్సీ, ఎస్టీ వర్గాలకు నూరు శాతం ఉచితంగా సోలార్ ప్యానెల్స్
– గోదావరి పుష్కరాలకు పక్కా ప్రణాళికతో ముందస్తు చర్యలు చేపట్టాలి
– అధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు

**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం కలెక్టరేట్ వశిష్ఠ సమావేశ మందిరం నందు శనివారం జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్ష సమావేశం నిర్వహించడంజరిగింది. ఈ సమావేశం లో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి డాక్టర్నిమ్మల రామా నాయుడు, రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ,రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, ప్రభుత్వ సలహాదారు ఏపీ మైనార్టీ ఎఫైర్స్ చైర్మన్ ఎంఎ షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా ప్రగతిపై సమావేశంలో వివరిస్తూ అన్ని రంగాలలో జిల్లాను అభివృద్ధి పథంలో ఉండేందుకు నిరంతరాయంగా కృషి చేస్తున్నామన్నారు. సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. జిల్లాలో గోదావరి పుష్కరాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో అర్హులైన ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులను గుర్తించి నూరు శాతం ఉచితంగా పీఎం సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్స్ అమర్చేందుకు చర్యలు తీసుకోవాలని, అలాగే నాణ్యమైన పరికరాలను వినియోగిస్తున్నది లేనిది విద్యుత్ శాఖ అధికారులు పర్యవేక్షించాలన్నారు. కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాంతాలలో డంపింగ్ సమస్య ఉందని, దీని పరిష్కారంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన ప్రాజెక్టులను పరిశీలించడం జరిగిందన్నారు. రాష్ట్ర జలవనరులశాఖ మంత్రిడాక్టర్నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ ఇరిగేషన్ డ్రైయిన్ లు, కాలువల్లో తూడును తొలగించేందుకు ఏజెన్సీలకు ఇప్పటికే డబ్బులు చెల్లించడం జరిగిందని, కాంటాక్ట్ గడువు ముగిసే లోపు గుర్రపు డెక్క తొలగించాల్సిందేనని, అలా చేయని పక్షంలో సంబంధిత ఏజెన్సీలపై చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. రాజ్యసభ సభ్యులు పాకా వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా సమావేశాలు జరిగినప్పుడు అజెండా కాపీలు తెలుగులో ఇవ్వాలని,సమస్యలు పరిష్కారానికి సులువుగా ఉంటుందని అన్నారు. భవిష్యత్తులో జరగబోయే సమావేశాలకు తప్పనిసరిగా తెలుగులో అజెండా కాపీలు ఇవ్వాలని సూచించారు.ఏపి శాసనసభ ఉపసభాపతి, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ మానియోజకవర్గంలో నీటి సంఘాలు, ఇరిగేషన్ అధికారులు ,స్థానిక రైతులు సమన్వయంతో పంటకాలువలు 90 శాతం పైగా చెత్తాచెదారం,పూడిక పనులు పూర్తిచేసుకుని, పంటకాలువలు కళకళ లాడుతున్నాయని అన్నారు.పీఏసి సభ్యులు,భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ జిల్లాలో శాశ్వత పరిష్కారానికి ఉప్పుటేరు డ్రెడ్జింగ్ చేయించుటకు చర్యలు తీసుకోవాలని, అవసర మైతే క్రాఫ్ హాలిడే ప్రకటించాలని సూచించారు.ప్రభుత్వ విఫ్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ గతంలో వ్యవసాయం నియోజక వర్గంలో 30 వేల ఎకరాలు సాగులో ఉండేదని, ఇప్పుడు 5 వేలు ఎకరాలు సాగు మాత్రమే ఉందని ఆవేదనవ్యక్తం చేశారు. ప్రభుత్వ విఫ్, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయించి,గ్రామాలు అభివృద్ధికి, కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తణుకు ఎమ్మెల్యే అరిమిల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ పంట కాలువలకు పటిష్ట చర్యలకు గోస్తాని నదికి రిటైనింగు గోడ నిర్మాణంకు సంబంధించిన ఫైలు సియంవో కార్యాలయంలో పెండింగులో ఉందని, క్లియర్ చేయించినట్లయితే నియోజకవర్గ కాలువలకు పూర్వవైభం వచ్చి రైతులకు మేలు జరుగుతుందన్నారు.

మంచిలి గ్రామంలో సాగునీటికి ఇబ్బందులు ఉన్నాయని స్తంభాలు వేయించి కరెంటు కనెక్షన్ ఇచ్చినట్లయితే సాగునీటి కష్టాలు తీరి రైతులకు మంచిజరుగుతుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవిన్యూ అధికారి బి.శివనారాయణ రెడ్డి,ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా వివిధ శాఖలు అధికారులు, ఏపి అప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు,ఏపి మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూలో కల్తీ అబద్ధం - చంద్రబాబు కుట్ర నిజం

– నిరసన ర్యాలీలో తాడేపల్లిగూడెం వైయస్సార్సీపి ఇన్చార్జి వడ్డీ రఘురాం




**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్;** చంద్రబాబు, పవన్ కళ్యాణ్ శ్రీవారి లడ్డుపై చేసిన దుష్ప్రచారానికి పరిహారంగా గూడెం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో పట్టణంలో పెద్దఎత్తున వైఎస్సార్ సీపీ శ్రేణుల నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆలయంలో కొబ్బరికాయలు కొట్టిన పూజలు చేశారు. ఈ సందర్భంగా వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కలియుగ వెంకటేశ్వర స్వామి భక్తులకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలన్నారు. నోటి కొచ్చినట్లుగా లడ్డులో పంది కొవ్వు కలిసిందని హిందువులు మనోభావాలు దెబ్బతినే విధంగా ఈ కూటమి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అని మాట్లాడుతున్నారో సుప్రీం కోర్టు, సీబీఐ, సిట్ లడ్డులో ఏ కల్తీ లేదని రిపోర్ట్ ఇచ్చారో దానికి సమాధానం చెప్పాలన్నారు.

– అంబటి ఇంటిపై దాడి హేయమైన చర్య –

మాజీ మంత్రి అంబటి రాయుడు ఇంటిపై జరిగిన దాడి పై మండిపడ్డ తాడేపల్లిగూడెం వైయస్సార్సీపి నియోజకవర్గ ఇన్చార్జి వడ్డీ రఘురాం నాయుడు. కూటమిపాలనపై విమర్శలు చేస్తున్నారనేది వార్తలేక జగన్మోహన్ రెడ్డి మీద వస్తున్న ఆదరణ తట్టుకోలేక అరాచక పాలన చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అంబటి రాయుడు నిజాలు మాట్లాడుతున్నాడని ఆయన ఇంటి మీద దాడులు చేయడం సరైన విధానం కాదని వారి అధినేత జగన్మోహన్ రెడ్డి సమయమనం పాటించమన్నారని ఊరుకున్నాం కానీ చేతకాక కాదంటూ హెచ్చరించారు. ఒక కాపు కులస్తుడు కి అన్యాయం జరుగుతుంటే రాష్ట్రంలో కాపు సామాజిక వర్గానికి కూటమి ప్రభుత్వం మర్యాద ఇవ్వడం లేదని ప్రస్తుతం రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తుందని కాటుక స్పందించారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే చింతమనేని



**పెదవేగి,మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే కూటమీ ప్రభుత్వ ధ్యేయం అని ఎన్టీఆర్ భరోసా ద్వారా దెందులూరు నియోజకవర్గంలోని పేదలకు నేడు రూ. 15కోట్ల 66లక్షల 30వేల రూపాయలను ఫించన్ రూపంలో అందిస్తున్నాం అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో తొలిసారి ఫించన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేదవాడికి అండగా నిలిచిన ఘనత ఆనాటి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, స్వర్గీయ అన్న ఎన్టీయార్ కే దక్కుతుంది అన్నారు. పెంచుకుంటూ పోతాం అంటూ జగన్ ఆఖరికి ఫించన్ దారులను సైతం మోసం చేసి – రూ. 3వేల రూపాయల వద్ద ఆగిన ఫించన్ సొమ్మును ఏక్ దమ్మున 4వేలు చేసిన ఘనత ఈనాటి కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని చింతమనేని ప్రభాకర్ అన్నారు.శనివారం పెదవేగి గ్రామంలో జరిగిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వయంగా పాల్గొని లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందించి లబ్దిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లాంగ్ జంప్‌లో స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ విద్యార్థికి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్:** మండలంలోని సీతారాంపురం లో గల స్వర్ణాంధ్ర పాలిటెక్నిక్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న లంకె రాజేష్ రాష్ట్రస్థాయి బహుమతిని అందుకున్నారు. ఇటీవల తిరుపతిలో జరిగిన పోటీలలో లాంగ్ జంప్ విభాగంలో రాష్ట్రస్థాయి మొదటి స్థానాన్ని గెల్చుకున్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కిరణమై,పిడి కె వి వి ఎస్ ఎన్ మూర్తి ఈ విషయాన్ని వెల్లడించారు.ఈ సందర్భంగా కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో పలువురు ప్రశంసించారు.విద్యాసంస్థల చైర్మన్ కె వి సత్యనారాయణ, కోశాధికారి కొండవీటి త్రినాథ్, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి,ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్ తదితరులు అభినందించారు.

## వై.ఎస్.ఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి గా బివిఆర్ చౌదరి



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** రాష్ట్ర వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు బొల్లిన వెంకటేశ్వరరావు (బి.వి.ఆర్ చౌదరి) రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర పార్టీ కమిటీలో నియమించారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం నుండి చౌదరికి నియామక పత్రం అందింది. బి వి ఆర్ చౌదరి 2012లో రాష్ట్ర యువజన జనరల్ సెక్రెటరీగా, 2018లో పార్టీ జనరల్ సెక్రెటరీగా, 2019లో ఎన్నికల సమయంలో ఉభయగోదావరి జిల్లాల బూత్ కమిటీలకు రీజినల్ కో ఆర్డినేటర్ గా,2021 లో కూడా ఇదే పదవిలో వారిని నియమించారు. సుదీర్ఘ అనుభవం కలిగిన పార్టీ సీనియర్ నాయకులు బి.వి.ఆర్ కు రాష్ట్ర కార్యదర్శిగా నియమించినందుకు శనివారం పలువురు వైసీపీ నాయకులు,కార్యదర్శులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

## క్యాన్సర్ వ్యాధిపై అవగాహన అవసరం



**వాసవి పెనుగొండ, మేజర్ న్యూస్:** క్యాన్సర్ ఒక ప్రాణాంతక వ్యాధి అని ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం మూడు మిలియన్ల మంది రకరకాల రొమ్ము క్యాన్సర్ బారిన పడుతున్నారని దానిని ముందుగానే నిర్ధారించుకొని జాగ్రత్తలు తీసుకోవాలని ఆహారపు అలవాట్లలో తగు జాగ్రత్తలు పాటించాలని గీతం యూనివర్సిటీ క్యాన్సర్ విభాగ పరిశోధన విభాగ ఆచార్యులు డాక్టర్ రామారావు మల్ల సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు అధ్యక్షతన ఎస్ వి కె పి డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ లైఫ్ సైన్స్ విభాగాలు ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ రామారావు ముఖ్య వక్తగా విచ్చేసి క్యాన్సర్ సంబంధిత వ్యాధులు దాని నివారణోపాయాల గురించి వివరించారు.కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ డాక్టర్ వైవిఅప్పారావు లైఫ్ సైన్స్ విభాగాలను, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

ఈ సమావేశంలో బయో టెక్నాలజీ విభాగాధిపతి టి.రమేష్, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ కె.లక్ష్మీకాంతమ్మ, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.శ్రీలక్ష్మి, పీజీ జువాలజీ అధ్యాపకులు రమణి,జెసిల్ల జాయ్, ఎం.హేమ శ్రీకాంత్ ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గంగమ్మ తల్లి జాతర కు భారీ పోలీసు బందోబస్తు




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాల మేరకు, పడమర వీధిలోని ప్రసిద్ధ గంగమ్మ తల్లి జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా సుమారు 800 మంది పోలీసు సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.ఏలూరు జిల్లా పోలీసు అధికారుల బ్రీఫింగ్ జాతర విధులపై సిబ్బందికి దిశా నిర్దేశం చేసేందుకు శనివారం ట్రైనింగ్ ఐపీఎస్ జయ శర్మ,జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్. సూర్య చంద్రరావు,డిఎస్పీ డి.శ్రావణ్ కుమార్ బ్రీఫింగ్ నిర్వహించారు. సిబ్బంది భక్తులతో మర్యాదగా ప్రవర్తించాలి. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ,చిన్న పిల్లలకు ప్రత్యేక సహాయం అందించాలి అని,క్యూ లైన్లలో తోపులాట జరగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా విద్యుత్ వైర్లు ఉన్న ప్రాంతాల్లో భక్తులు అప్రమత్తంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని,. మూవింగ్ పార్టీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రధాన రహదారులపై వాహనాలు నిలవకుండా పార్కింగ్ ప్రదేశాలకు మళ్లించాలన్నారు. ఆదివారం ఉదయం 5 గంటల నుండి 2వ తేదీ సోమవారం అర్ధరాత్రి వరకు.ఏలూరు టౌన్‌లోకి భారీ వాహనాలకు అనుమతి లేదు. విజయవాడ కైకలూరు: హనుమాన్ జంక్షన్ –గుడివాడ – ముదినేపల్లి – మండవల్లి మీదుగా ప్రయాణించాలి. ఆశ్రం ఆసుపత్రి కైకలూరు: ఏలూరు – రైల్వే స్టేషన్ (3వ బుకింగ్) – కొమడవోలు బ్రిడ్జ్ – కొమడవోలు – చాటపర్రు – జాలిపూడి – కాట్లంపూడి – శ్రీపర్రు మీదుగా వెళ్లాలి. కైకలూరు విజయవాడ: లోకుమూడి – నారాయణ పురం – ఆకివీడు – ఉండి – గణపవరం – చేబ్రోలు – గుండుగొలను – ఏలూరు ఆశ్రం హైవే మీదుగా వెళ్లాలి.ద్విచక్ర వాహనదారుల కోసం ఏలూరు టౌన్ లోపల మాదేపల్లి ఇండియన్ ఆయిల్ బంక్ – ఫైర్ హౌస్ పేట సెంటర్ –బనానా బార్ సెంటర్ – సత్య నారాయణ థియేటర్ – పాండురంగ థియేటర్ సెంటర్ – అజంతా సెంటర్ – పాత బస్టాండ్ – పాత బ్రిడ్జి మీదుగా ప్రయాణించవలెను.కేటాయించిన పార్కింగ్ ప్రదేశాలు భక్తులు తమ వాహనాలను ఈ క్రింది ప్రాంతాలలో మాత్రమే పార్కింగ్ చేయాలని కోరారు.వంగాయి గుడెం అంబేద్కర్ విగ్రహం వెనుక ఉన్న ఖాళీ ప్రదేశం.పంపుల చెరువు రోడ్. కోట దిబ్బ: జూనియర్ కాలేజీ ఆవరణ.మాదేపల్లి: ప్రేమాలయం వద్ద కే.కే. రాజు లేఅవుట్.భక్తులకు విన్నపంజాతర ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో జరుపుకునేందుకు పోలీసు వారు అందిస్తున్న సూచనలను పాటించి, రక్షణ చర్యల్లో సహకరించవలసింది గా జిల్లా పోలీసు యంత్రాంగం విజ్ఞప్తి చేసింది.

# జంగారెడ్డిగూడెంలో పెన్షన్లు పంపిణీ



**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ లో, మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల్లో శనివారం వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులు తదితర పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. జంగారెడ్డిగూడెంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, శక్రటరీ కోనేటి చంటి ఆధ్వర్యంలో జరిగిన ఈ పంపిణీ కార్యక్రమం లో టిడిపి సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, సిహెచ్ రామలింగేశ్వర రావు, షేక్ ముస్తఫా, చిట్రోజు తాతాజీ, పగడం సౌభాగ్యవతి, షేక్ యాకూబ్, గుమ్మడి ప్రసాద్ తదితర నాయకులు పలువురు పాల్గొన్నారు. మండలంలోని శ్రీనివాసపురంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు, వేగవరంలో గ్రామ అధ్యక్షులు ఆలపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను చేరుకునే విషయంలో విద్యార్థులు రాజీ పడవద్దు






**– సెయింట్ థెరిసా కళాశాల 73వ వార్షికోత్సవ వేడుకల్లో అతిథుల సందేశాలు**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత న్యాయ వ్యవస్థకు చెందిన సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ రేలంగి సుధారాణి మాట్లాడుతూ సెయింట్ థెరిసా మహిళ కళాశాలకు తాను పూర్వ విద్యార్థిని అని ఈ కళాశాలకు ముఖ్య అతిథిగా వేంచేయడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. తాను కళాశాలలో బిఎస్సి చదువుకున్నానని ,ఈ కళాశాల ప్రాంగణం తమకు ఎన్నో నేర్పించిందని,ఆ విలువలను జీవితాంతం గుర్తుంచు కుంటామన్నారు.శనివారం 73వ కళాశాల వార్షికోత్సవ వేడుకలకు గౌరవ అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు రత్న షీలా రాణి మాట్లాడుతూ తాను ఈ కళాశాల పూర్వ విద్యార్థిని అని, ఈ కళాశాల తమకెంతో నేర్పించిందని తెలియజేశారు. ఉన్నత విద్యా రంగంలో తనదైన శైలిలో స్త్రీ విద్యకు ప్రతిరూపంగా అభివృద్ధివైపు అడుగులు వేస్తూ వస్తూ ఉన్న ఈ కళాశాలలో తాను విద్యనభ్యసించడం గర్వకారణం అన్నారు. లక్ష్యాలను చేరుకునే విషయంలో విద్యార్థులు రాజీ పడరాదని, వారి గురి ప్రథమ స్థానం వైపే ఉండాలని సూచించారు.ముందుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ మెర్సీ వార్షిక నివేదికతో సభ ప్రారంభమైంది.

కళాశాల సాధించిన విజయాలను, అందుకున్న అవార్డులను గురించి సభకు పవర్ పాయింట్ ద్వారా పరిచయం చేశారు. జిల్లాకు దేశవ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిన అక్షజ ప్రాజెక్టులో తమ కళాశాల కూడా భాగం కావడం ఎంతో గర్వంగా ఉందన్నారు డాక్టర్ సిస్టర్ పి మెర్సీ,కరస్పాండెంట్ మదర్ ఆర్నెస్టైన్ ఫెర్నాండెజ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన విద్యార్థినులను విద్యారంగంలో రాణింప చేసి మహిళా సాధికారత వైపు నడిపించడానికి తమ కళాశాల ఏడు దశాబ్దాలుగా కృషి చేస్తున్నదని అన్నారు. అనంతరం ఇంటర్మీడియట్ ,డిగ్రీ విద్యార్థినులు ప్రదర్శించిన నృత్యాలు అందరినీ అలరించాయి.

## ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ ఆదేశాల మేరకు మార్టేరు గ్రామం పేదల సేవ కార్యక్రమంలోఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ సందర్భంగా పించనుదారులకు ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సంక్షేమ పథకాల గురించి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాస రెడ్డి వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కోనాల శ్రీనివాసరెడ్డి అధ్యకులు మార్టేరు గ్రామ టిడిపి కమిటీ,నర్సాపురం పార్లమెంటు దేవాంగ బిసి సాధికారిక సమితి కన్వీనర్ రోబ్బీ భాస్కరరావు, కొడవటి రమణ, అల్లాడ రామకృష్ణ, పిసిని అప్పలనాయుడు, స్థానిక నాయకులు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డిఎ లను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలి

**– ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు లంకపల్లి సాయి శ్రీనివాస్**



**పెదవేగి,మేజర్ న్యూస్:** ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన 4 డి ఎ లను వెంటనే ప్రకటించి, సిపిఎస్ ను రద్దు చేయాలని, 12 వ పి ఆర్ సికమిటీ నియమించాలని ఎస్ టి యు రాష్ట్ర అధ్యక్షులు ఫ్యాప్టో చైర్మన్ లంకపల్లి సాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పెదవేగి మండలం లోని కూచిశీపూడి,పెదవేగి, రామసింగవరం , ముందూరు , వేగివాడ, వంగూరు పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల సాధన కోసం రాష్ట్రవ్యాప్త పర్యటన చేస్తున్నామని ఆయన అన్నారు. అలాగే ఈ నెల 10వ తేదీన జిల్లా స్థాయిలో ధర్నాలు, 25వ తేదీన రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాలన్నిటికీ ఉపాధ్యాయుల సహకరించి తమకు ప్రభుత్వం నుండి రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నారాయణ,పెదవేమండలం అధ్యక్షులు పి నాగార్జున,ప్రధాన కార్యదర్శి పి ప్రవీణ్ కుమార్, నెరసు శ్రీనివాస్,వి అమృత్, సత్యనారాయణ, భూషణం రమేష్, టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర సమరయోధులు డా'ఎం.ఆర్.అప్పారావుకి ఘన నివాళులు



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** దివంగత మాజీ మంత్రి, మాజీ పార్లమెంటు సభ్యులు, ఆంధ్ర విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్, విద్యాదాత, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు డాక్టర్ ఎం.ఆర్.అప్పారావు 23వ వర్ధంతి సందర్భంగా మండల పరిధి ఈదర గ్రామంలో శనివారం రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు జి ఆర్ కె రంగారావు ఘన నివాళు అర్పించారు. ఈ సందర్భంగా జి ఆర్ కే మాట్లాడుతూ నూజివీడు ఏరియాలో డాక్టర్ ఎంఆర్ అప్పారావు చేసిన అనేక అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ మేకల బాబు, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు కొవ్వలి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు కొట్టివేసిన హైకోర్టు

**- తిరిగి బాధ్యతలు చేపట్టనున్న మల్లవరం సర్పంచ్**



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలం లోని మల్లవరం గ్రామ సర్పంచ్ సంధి సుజాతను బాధ్యతలనుంచి సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను ఏపీ హైకోర్టు కొట్టి వేసింది. శనివారం మల్లవరం పంచాయతీ కార్యాలయంలో ఈ వివరాలను సర్పంచ్ సుజాత విలేకరులకు తెలిపారు. నిధుల దుర్వినియోగం జరిగినట్లు గత ఏడాది సెప్టెంబర్ 5వ తేదీన సర్పంచుకు షోకాజ్ నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. సర్పంచ్ వివరణ ఇచ్చినప్పటికీ గత ఏడాది నవంబర్ 20వ తేదీన పంచాయతీల అధికారి ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ సర్పంచ్ సుజాతను నాలుగు నెలలు పాటు పదవి నుంచి సస్పెండ్ చేస్తూ డిసెంబర్ 8వ తారీఖున ఉత్తర్వులు ఇచ్చియున్నారు. సదరు ఉత్తర్వులపై సర్పంచ్ సుజాత ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. ఏపీ పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం సెక్షన్ 249-బి(5) ప్రకారం నిబంధనలను కలెక్టర్ పాటించలేదని కోర్టు ప్రాథమికంగా గుర్తించి ఈ ఉత్తర్వులు ఇచ్చిందని సర్పంచ్ సుజాత తెలిపారు. ప్రజాస్వామ్యం గెలిచిందని సమాజంలోని కొంతమంది స్వార్థపరులు చేసిన కుట్రల వల్లే ఇలా జరిగిందన్నారు.

అంతిమ విజయం ఎప్పుడూ న్యాయం వైపే ఉంటుందని తమకు చట్టం,న్యాయం పట్ల అపారమైన నమ్మకం,గౌరవం ఉన్నాయన్నారు.

తౌలుత గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ర్యాలీగా సర్పంచ్ తన మద్దతుదారులతో పంచాయతీ కార్యాలయానికి చేరుకుని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో తమ్మి శ్రావణి,పులఖండం శ్రీనాథ్ వెంకట సత్యనారాయణ,నెక్కంటి వెంకట్రావు, ఇంజెటి ప్రసాద్, పిట్ట సూర్యప్రకాష్, కొక్కురిగడ్డ వెంకటరత్నం,కేత నాగరాజు,కేత శ్రీను, గాడిలి వెంకటేశ్వర్లు,గూడూరి నాగరాజు,పిల్లి రత్నం రాజు, పిల్లి వెంకట్రావు, సంధి దేసింగ్ రాజు ,ఆకుమర్తి లాలు,ఆకుమర్తి నాగరాజు,సిర్రా రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పై అవగాహన కల్పించిన కేంద్ర మంత్రి వర్మ



**పాలకోడేరు, మేజర్ న్యూస్** ఉపాధి పథకం లో కూలీలకు ప్రయోజనం కలిగించే మార్పులను కేంద్ర ప్రభుత్వం చేసిందని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు.ఆయన శనివారం నాడు పాలకోడేరు మండలం లోని విస్సాకోడేరు గ్రామం లోని కూలీలను పలకరించారు. ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ గతం లో ఏడాదికి 100 రోజులు మాత్రమే పని దినాలు ఉండేవని, ఇప్పుడు 125 రోజులకు తాము పెంచామని అన్నారు. అలాగే కూలీ రేట్లు కూడా పెంచామని వివరించారు. వాస్తవాలు ఇలా ఉండగా ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల పనులు తమకు ఇవ్వడం లేదని, కొన్ని రకాలు మాత్రమే ఇస్తున్నారని వారు మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు..మంత్రి వెంట పాలకోడేరు ఎంపీపీ అధ్యక్షుడు భూపతిరాజు చంటి రాజు, ఎంపిడిఓ వి రేడియ్య కూటమినాయకులు అధికారులు కూలీలు పాల్గొన్నారు.

# పింఛన్లు పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి 'గొట్టిపాటి '





**- లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ మాటామంతి !**
**- లబ్ధిదారులు నగదు సద్వినియోగం చేసుకోవాలని 'రవికుమార్ ' హితవు**

**భీమవరం,మేజర్ న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లా కేంద్రమైన భీమవరంలోని 6వ వార్డు బొక్కావారిపాలెం లో డిఆర్డిఏ ఆధ్వర్యంలో చేపట్టిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్వయంగా పాల్గొని లబ్ధిదారులకు పింఛన్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు,ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్ పర్సన్ పీతల సుజాత, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి రవికుమార్ఉత్తర్వులు లబ్ధిదారులను ఆప్యాయతగా పలకరించి సమయానికి పింఛన్ అందుతుందా, ప్రభుత్వ పథకాలు వస్తున్నాయా, ఆరోగ్యం ఎలా ఉంది అని ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంకు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న పింఛన్ల మొత్తాన్ని పెద్ద ఎత్తున పెంచడంతోపాటు, నిర్ణీత తేదీలలోనే అందించడం మీరందరూ గమనిస్తూనే ఉన్నారన్నారు.

పెద్దవారు, దివ్యాంగులు, వితంతువులు వారి అవసరాల నిమిత్తం డబ్బు కోసం ఎదురుచూసే పరిస్థితి ఉండకూడదనే ఆలోచనతో ప్రభుత్వం నెలలో మొదటి తేదీ సెలవు అయితే ఒకరోజు ముందుగానే పింఛన్లను అందజేయడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈసందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## 2,58,275 లక్షల మందికి రూ.113.11 కోట్లు పెన్షన్ల పంపిణీ

**- సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్న్యూస్ :** జిల్లాల్లో ఫిబ్రవరి నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసాపెన్షను 2లక్షల 58 వేల275 మంది పెన్షన్ దారులకు రూ.113,11 కోట్ల రూపాయలు పంపిణీ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు.స్థానిక30వ డివిజన్ మోతేవారితోట లోని 1వ నెంబర్లో సచివాలయం పరిధిలోని శివాలయం వద్ద శనివారం లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫిబ్రవరి,1వ తేదీ ఆదివారం రావడంతో ఎన్టీఆర్ భరోసాపెన్షన్లను ఒకరోజు ముందుగానే, జనవరి, 31వఉదయం 7గంటల నుండి పెన్షన్ దార్లకు అందిస్తున్నామన్నారు. 31వతేదీనే నూరుశాతం పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. పెన్షన్ ను తప్పనిసరిగా లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీ చేయాలనీ, ఇంటివద్ద పంపిణీ చేయకపోతే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు.31 వతేదీన తీసుకొని వారికి ఫిబ్రవరి,2వ తేదీన అందించడం జరుగుతుందన్నారు. పెన్షన్ల పంపిణీకి 5011మంది సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్ధిదారులను ప్రతీ నెల ఏ సమయానికి పెన్షన్ తీసుకుంటున్నారని కలెక్టర్అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బంది ప్రతీ నెల 1వ తేదీ ఉదయమే తమకు పెన్షన్ అందిస్తున్నారని, ఒకొక్కసారి ఒక రోజు ముందుగానే పెన్షన్ అందిస్తున్నారన్నారు. అదేవిధంగా ఈ నెల కూడా ఒకరోజు ముందుగానే శనివారం తమకు పెన్షన్ అందిస్తున్నారని తమ ఆనందాన్ని తెలియజేసారు.కలెక్టర్ వెంట డిఆర్డిఏ పీడీ ఆర్. విజయలక్ష్మి , ఏలూరు తహసీల్దార్ గాయత్రి, ఏలూరు నగరపాలక సంస్థ అధికారులు, పాల్గొన్నారు.

# కొబ్బరి తోటలో లారీ దగ్ధం - వ్యక్తి సజీవ దహనం







**- అంగవైకల్యాన్ని జయించాడు - మృత్యువును దరి చేరాడు**

**కామవరపుకోట,మేజర్ న్యూస్ :** మండలంలోని తడికలపూడిలో శనివారం ఉదయం కొబ్బరి తోటలో లారీ దగ్ధమైంది.ఈ సంఘటనలో ఒక వ్యక్తి సజీవ దహనం అయ్యాడు. మృతి చెందిన వ్యక్తి అంగవైకల్యాన్ని జయించినప్పటికీ మృత్యువుని మాత్రం తప్పించుకోలేకపోయాడు. వివరాల ప్రకారం తడికలపూడిలో జరిగిన ఈ దుర్ఘటనలో దెందులూరు మండలం వేగవరం గ్రామానికి చెందిన పామర్తి మల్లికార్జునరావు మృతి చెందాడు. ఇతను ఒక కాలు లేకపోయినప్పటికీ తన కుటుంబ బాధ్యతలను నెరవేర్చడం కోసం కొబ్బరిలోడు పనికి ప్రతినిత్యం వచ్చి తన జీవనాధారాన్ని గడుపుకుంటూ ఉంటాడు. ప్రతిరోజు లాగానే శనివారం కూడా పనికి వచ్చిన మల్లికార్జునరావు ఐషర్ వ్యానుకు ఒక్కసారిగా కరెంటు తీగలు తగిలి దగ్ధమవుతుండటంతో తప్పించుకోలేక మాంసం ముద్దగా మారిన సంఘటన హృదయవిదారకంగా అనిపించింది.

# కష్టాల్లో ఉన్న ఆక్వా రైతులపై మరోసారి ఫీడ్ రేట్ల భారం



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** అష్ట కష్టాల్లో ఉన్న ఆక్వా రైతులపై మరోసారి ఫీడ్ రేట్లు పెంచడం తగదని ఆక్వా రైతు సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. చందపర్రు లోని జై భారత్ క్షీర రామలింగేశ్వర ఆక్వా రైతు సంఘం అత్యవసర సమావేశంల జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు మాట్లాడుతూ ఫీడ్ కంపెనీలపై ప్రభుత్వ నియంత్రణ కరువైందని వారి ఇష్టానుసారంగా రేట్లు పెంచి రైతులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కల్పించుకొని ఫీడ్ కంపెనీలను నియంత్రణ చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు నష్టం జరిగే విధంగా ఫీడ్ కంపెనీలు వ్యవహరిస్తే త్వరలోనే తగిన పోరాటానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాలకొల్లు, నర్సాపురం, ఆచంట నియోజక వర్గాలకు చెందిన ఆక్వా రైతు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఆధార్ నమోదు కేంద్రాలు ఏర్పాటు : ఎంపీడీవో వెంకటలక్ష్మి



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్:** ఫిబ్రవరి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు మండలంలో ఉన్న సచివాల యాలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో. కే వెంకటలక్ష్మి తెలిపారు. శనివారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొంటూ ఐదు సంవత్సరాల నుంచి 17 సంవత్సరాలలోపు చిన్నారులు విద్యార్థులు ఆధార్ నమోదు చేయించుకోవాలని పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఆధార్ సెంటర్ లను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.